

- సమాజాన్ని చదివే తీరిక ఎవరికీ వుండటం లేదు
- ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు

గుండెకింది తడిని స్పృశించేదే అసలైన కవిత్వం 2లో

17వ వసంతంలోకి... నేటి దినపత్రిక సూర్య

ఎన్టీఆర్ - కృష్ణా

ఆదివారం 19 నవంబర్ 2023 పేజీలు 8

# నీరందించే పరిస్థితి లేదు



- రైతులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు చేపట్టాలి.
- ఆరుతడి పంటలకు రాయితీపై విత్తనాలు అందిస్తాం.
- జిల్లా కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజబాబు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 18, మేజర్ న్యూస్ : వర్షాభావ పరిస్థితులు, రిజిర్వాయర్లలో నీటి లభ్యత లేక పోవడం, తాగునీటి అవసరాలు దృష్ట్యా కృష్ణా, ఎన్టీ ఆర్ జిల్లాల్లో రబీ పంటకు నీరు అందించే పరిస్థితి లేనందున.. ప్రత్యామ్నాయంగా రైతులు ఆరు తడి పంటలు చేపట్టాలని.. ఇందుకు అవసరమైన విత్తనాలను రాయితీపై రైతులకు అంది స్తామని జిల్లా కలెక్టర్లు ఎస్.డిల్లీ రావు, పి.రాజబాబులు తెలి పారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నీటిపారుదల, వ్యవసాయ సలహా మండళ్ల సమావేశాలు శనివారం నగరంలోని రైతు శిక్షణ కేంద్రం లో ఉభయ జిల్లాల కలెక్టర్లు, కమిటీ ఛైర్మన్లు అయిన ఎస్.డిల్లీరావు. పి.రాజబాబు అధ్యక్ష తన జరిగింది. మిగతా 2లో

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

రైతుకు పూర్తి మద్దతు ధర అందించడం అందరి బాధ్యత

జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్

వివరాలు 2లో...





## గుంతల ఆంధ్రప్రదేశ్‌కి

# దారేది?

2

- టన్నులు టన్నులు ఇసుకను దోచేస్తున్నారు
- రోడ్లు వేసేందుకు మాత్రం ఈ ప్రభుత్వానికి, ఇక్కడ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి కుదరటం లేదు
- పక్కా రాష్ట్రం సీఎం ఎగతాళి చేస్తున్న రాష్ట్ర సీఎం స్పందించడం లేదు
- తెలుగుదేశం, జనసేన పార్టీల సారధ్యంలో చెవిటికల్లు మున్నలూరు రహదారిలో నిరసన



## కృష్ణవేణి సంగీత నీరాజనాన్ని ఘనంగా నిర్వహిద్దాం..

కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి

వివరాలు 7లో...

# గుండెకింది తడిని స్పృశించేదే అసలైన కవిత్వం





**సమాజాన్ని చదివే తీరిక ఎవరికీ వుండటం లేదు**

**ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** వేగం పెరిగిన నేటి కాలంలో సమాజాన్ని చదివే తీరిక ఎవరికీ వుండటం లేదని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు. స్థానిక ఠాగూర్ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు రచించిన 'నాగలి కూడా ఆయుధమే..' కవితా సంపుటి ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిధిగా విజయబాబు హాజరయ్యారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ– ప్రతి మనిషీ పుస్తకాలు చదవడం నేర్చుకోవాలన్నారు. అందుకు గ్రంథాలయాల్ని ఉపయోగించుకోవాలన్నారు. కనీసం రోజుకు ఒక పేజీ అయినా చదవాలన్నారు. గుండెకింది తడిని స్పృశించే కవిత్వం నేటితరం కవుల నుండి ఆశిస్తున్నానన్నారు. అలాంటి కవిత్వమే సమాజంలో మార్పు తీసుకొస్తుందన్నారు. మహాకవి శ్రీశ్రీ కవిత్వాన్ని మనం ఇప్పటికీ చెప్పుకున్నట్టే ఐదు దశాబ్దాల తర్వాత కూడా మన కవిత్వం గురించి రేపటితరం చెప్పుకోవాలంటే శ్రీశ్రీ స్థాయిలో కవిత్వం రాయాలని నేటితరం కవులకు సూచించారు సభకు అధ్యక్షత వహించిన విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ– కవిత్వం కోసం కుటుంబాన్ని, సమాజాన్ని, వృత్తినీ వదిలేసిన కవులు ఎందరో వున్నారన్నారు. విల్సన్ రావు కవిత్వంలో దళిత విప్లవ అస్థిత్వ వాదాల అనవాళ్ళు కనిపిస్తున్నాయన్నారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు సాగర్ శ్రీరామకవచం, బంగార్రాజు కంఠ, సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయ్ కుమార్ సభలో మాట్లాడారు. పుస్తకాన్ని అనిల్ డ్యాని సమీక్షించారు. కొమ్మవరపు విల్సన్ రావు తన స్పందనని తెలియజేశారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీమతి జమలాపూర్ణమ్మ, గ్రేడ్ వన్ గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లెతీగ కలిమిశ్రీ తొలుత అతిథుల్ని వేదికపైకి ఆహ్వానించగా కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ నిర్వహించారు.

# నీరందించే పరిస్థితి లేదు



(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో కృష్ణానది పరీవాహక ప్రాంతం లో నీటి లభ్యత, రైతులకు అందించాల్సిన సహాయ సహకారాలపై పూర్తిస్థాయిలో చర్చించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కృష్ణానదీ ఎగువ రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగినట్లు లేనందున ఎగువ ప్రాంతం నుంచి దిగువకు సాగునీటిని విడుదలచేసే అవకాశం లేదన్నారు. నాగార్జున సాగర్‌లో కేవలం 26 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వలున్నాయని.. ఇందులో 5 టీఎంసీలు కుడి, ఎడమ కాలువల ద్వారా తాగునీటి అవసరాలకు ఉపయోగించాల్సి ఉందన్నారు. పైనుంచి నీరు వచ్చే పరిస్థితి లేనందున రైతులు రానున్న రబీ పంటలను చేపట్టవద్దని సూచించారు. ఎక్కువగా నీరు అవసరమయ్యే వరి, చెరుకు, అరటి తదితర పంటలు చేపట్టినట్లయితే సకాలంలో నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంటుందన్నారు. ఈ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, మిర్చి తదితర పంటలను చేపట్టాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సకాలంలో వర్షాలు పడనందున విపత్తు నిర్వహణ శాఖ ద్వారా సెప్టెంబర్ 30 వరకు ఉన్న వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా తిరువూరు, గంపలగూడెం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అక్టోబర్ 1 నుంచి వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా విస్సన్నపేట, ఎ.కొండూరు, నందిగామ, వీర్లపాడు, రెడ్డిగూడెం, పెనుగంచిప్రోలు, జి.కొండూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. విపత్తు నిర్వహణ శాఖ, వ్యవసాయ అధికారులు గణాంకాలను తీసుకొని.. రైతులకు పంట బీమాను అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ డిల్లీరావు వివరించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టా పరిధిలో 13.8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని.. ఇందులో 6.79 లక్షల ఎకరాలు కృష్ణా జిల్లా పరిధిలోకి వస్తుందన్నారు. కృష్ణా తూర్పు డెల్టాలోని ప్రధాన కాలువలైన బందరుకాలువ, కేఈబీ కెనాల్, ఏలూరు కెనాల్, రైవస్ కెనాళ్ల ద్వారా రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. రబీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కృష్ణా వాటర్ బోర్డు ఆమోదించిన విధంగా కృష్ణా డెల్టాకు 151.20 టీఎంసీలు కేటాయించడం జరిగిందన్నారు. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కృష్ణానది పరీవాహక ప్రాంతంలో నీటి లభ్యత లేనందున.. ఆమోదించిన నీరు విడుదల చేయలేకపోతున్నామన్నారు. ఇప్పటి వరకు పులిచింతల ప్రాజెక్టులో 44.50 టీఎంసీలు, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి 36.09 టీఎంసీలు, పులిచింతల ఉపనదుల ద్వారా 20.73 టీఎంసీలతో కలిపి మొత్తం 101.32 టీఎంసీలను ఇప్పటివరకు వినియోగించడం జరిగిందన్నారు. ఈ నెల 17 నాటికి పులిచింత ప్రాజెక్టులో 13.66 టీఎంసీలు మాత్రమే నీరు ఉండటం వల్ల రబీకి నీటిని విడుదల చేయడం కష్టమన్నారు. కృష్ణా జిల్లాలో ప్రధాన కాలువల పూడికతీత పనులను సకాలంలో చేపట్టినట్లయితే చిట్టచివరి భూమి వరకూ సాగునీరు అందించేందుకు అవకాశముంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కాలువల ద్వారా కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేయడం జరుగుతుందని.. తాగునీటి అవసరాలు మినహా ఇతర అవసరాలకు నీటిని మళ్లిస్తే చర్యలు తప్పవన్నారు. రబీకి ప్రత్యామ్నయాంగా రైతులు చేపట్టే ప్రత్యమ్నాయ ఆరుతడి పంటలకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ బుడమేరు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆహ్లాదకర వాతావరణాన్ని పెంపొందించేందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బుడమేరుపై ప్రతిపాదించిన వంతెనల పనులకు కొత్త అంచనాలు తయారుచేసి టెండర్లు పిలిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లిఫ్ట్‌లకు సంబంధించి కొత్త మోటార్ల ఏర్పాటుకు చర్యలు, ప్రస్తుతం ఉన్న పంట చివరి వరకు నీరు అందించడం, కాలువలకు నీరు రాకముందే చేపట్టాల్సిన పూడికతీత పనులు, పంట నష్ట పరిహారం, చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు నిల్వకు అవసరమైన పనులు చేపట్టడం తదితర అంశాలను నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌టీఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కొంత వరకు పంట నష్టం జరిగిందని.. దీనిపై సమగ్ర సర్వే నిర్వహించి బీమా మొత్తం అందేలా సమష్టి కృషితో చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. వరి దిగుబడులు కూడా బాగా తగ్గే పరిస్థితి ఉందన్నారు. దిగుబడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల అభివృద్ధికి కూడా ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నీటిపారుదల సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ టీజీహెచ్ ప్రసాద్‌బాబు, ఈఈ కృష్ణారావు, ఎన్‌టీఆర్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, కృష్ణాజిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, కృష్ణా, ఎన్ టీ ఆర్ జిల్లాల వ్యవసాయ అధికారులు మనిధర్, జ్యోతి రమణి, స్వర్ణలత, అనితా భాను, వెంకటేశ్వరరావు, కెనడీ, ఊర్మిళ.. మార్క్ ఫెడ్ డీఎం నాగమల్లిక, ఉద్యాన అధికారులు బాలాజీ కుమార్, సుభానీ, ఏపీ సీడ్స్ అధికారి శ్రీనివాసరావు, మార్కెటింగ్ అధికారులు కిషోర్, మంగమ్మ, సలహా మండళ్ల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో ధాన్యం సేకరణ ప్రక్రియపై కస్టోడియన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ధాన్యం సేకరణ ప్రక్రియలో కస్టోడియన్ ఆఫీసర్లగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రానున్న రెండు నెలలు వరి పంట కోతలు ముమ్మరంగా కొనసాగుతాయని, ఎక్కువగా యంత్రాలతో నూర్పిళ్లు చేపట్టడం వల్ల ఆర్బికెలకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. స్టోరేజ్ పాయింట్ల నుంచి ఆర్బికేలకు గోనె సంచుల సరఫరా, రవాణా వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ పరికరాల ఏర్పాటు, తేమ శాతం కొలిచే యంత్రాలను సిద్ధం చేసుకోవడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రతి మిల్లు వద్ద ఆర్డిఓ, తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల అధికారుల ఫోన్ నంబర్ల వివరాలతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నంబర్లను తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మిల్లుల వద్దకు ధాన్యం చేరిన 6 గంటల లోపే వాహనాల నుంచి అన్లోడ్ చేయాలని, అలా జరగని పక్షంలో పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. మిల్లు వద్ద ఖాళీ అయిన గోనె సంచులు తిరిగి స్టోరేజ్ పాయింట్లకు చేరే విధంగా చూడాలని, అవి చిరిగినవా మంచివా అనేది పరిశీలించుకోవాలన్నారు. ఆర్బీకేల వద్ద టెక్నికల్ అసిస్టెంట్లు పరిశీలించిన తేమ శాతానికి, మిల్లుల వద్ద కొలిచిన తేమ శాతానికి తేడాలు కనిపిస్తే గనక మొబైల్ టెక్నికల్ టీమ్ తో అక్కడున్న అధికారులు అంతిమంగా ధ్రువీకరించుకోవాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ కాగానే మిల్లర్ల నుంచి రసీదు తప్పనిసరిగా పొందాలని, అలా జరిగితేనే ఆ ధాన్యమునకు సంబంధించిన లావాదేవీలు పూర్తయినట్లుగా భావించాలని చెప్పారు. ధాన్యం రవాణాకు సొంతంగా ట్రాక్టర్లను ఉపయోగించుకునే వారికి జిపిఎస్ ట్రాకింగ్ పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇతర రైతులకు అటువంటి ట్రాక్టర్లను వినియోగించుకోవచ్చుని, అట్టి ట్రాక్టర్ల యజమానులకు మరుసటి రోజే రవాణా చార్జీలను చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ద్వారా రైతులకు పూర్తి మద్దతు ధర అందించడం అందరి బాధ్యత అని, కేటాయించిన విధులు పట్ల ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి వి.పార్వతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీధర్, డిసిఓ ఫణి కుమార్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కి దారిది?

**కంచికచర్ల నవంబర్ 18 మేజర్ న్యూస్ :** గుంతల ఆంధ్ర ప్రదేశ్ దారి ఏది అంటూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. రాష్ట్ర తెలుగు దేశం జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణలో భాగంగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నందిగామ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని చెవిటికల్లు మున్నలూరు గ్రామాలకు వెళ్లే రహదారిలో ఏర్పడిన భారీ గుంతలను వారు పరిశీలించారు. నిలువెత్తు గుంటలు ఏర్పడడంతో చూసి ఆశ్చర్యపోయిన తంగిరాల సౌమ్య జిఎస్పి తో సరి చేయించారు. ఈ గుంతలను పరిశీలించే క్రమంలో కొద్ది కాల వ్యవధిలోనే 25 పైగా ఇసుక లారీలు అధికలోడుతో వెళ్ళటం తెలుగు దేశం జనసేన పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరిచింది తక్కువ సమయంలోనే ఇన్ని లారీలు వెళ్తే రోజు మొత్తం మీద ఎన్ని లారీలు వెళ్తున్నాయో అంతులేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ మార్గంలో ఇసుక కొండలు పెద్ద ఎత్తున దర్శనమిచ్చాయి. ఇసుక మాఫియా టన్నులు టన్నులు దోచేస్తున్నారు. కానీ రోడ్లు వేసేందుకు ఈ ప్రభుత్వానికి ఇక్కడ ఎమ్మెల్యే ఎమ్మెల్సీకి ఏమాత్రం పట్టడం లేదని ధ్వజమెత్తారు. వేలాది లారీల ఇసుక తరలి వెళుతున్నప్పటికిని ఈ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు మాకేమి తెలియదని చేతులు దులుపుకుంటున్నారన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర గురించి మాట్లాడుతూ డబల్ రోడ్డు అంతా తెలంగాణ సింగల్ రోడ్డు వస్తే ఆంధ్ర అని ఎగతాళిగా మాట్లాడిన ఈ ముఖ్యమంత్రికి కనీస స్పందన లేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 7000 కోట్లను దుర్వినియోగం చేసి ప్రజల నుండి వేలాది రూపాయల పనులు వసూలు చేస్తూ కనీసం రాష్ట్రాన్ని బాగు చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి రోడ్లు బాగు చేయాలని లేనిచో రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

## 20 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం



**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్:** 13 కేసులలో చోరీ కాబడిన సుమారు 156 గ్రాముల బంగారం, 8.820 గ్రాముల వెండి ఆభరణాలు, దొంగతనానికి ఉపయోగించిన కారు, బైకులను 40 వేలు నగదు నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో ఎన్.టి.ఆర్. జిల్లా నందిగామ టౌన్ ఎన్.టి.ఆర్.రోడు ఏరియాలో నందిగామ టౌన్ లోపల ఏరియాల ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి వున్న ఇళ్ళ తాళం పగలగొట్టి దొంగతనం చేశారని ఇచ్చిన ఫిర్యాదుల మేరకు నందిగామ పోలీస్ వారు సదరు సంఘటనా స్థలాలకు చేరుకొని విచారించి కేసులను నమోదు చేయడం జరిగింది. నందిగామ పోలీస్ వారు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో దొంగతనం కేసులను త్వరితగతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయాలని నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు రూరల్ డి.సి.పి. మతి అజిత వేజెండ్ల సూచనలతో నందిగామ సబ్ డివిజన్ ఏ.సి.పి. జనార్ధన నాయుడు పర్యవేక్షణలో నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ వారి సిబ్బందితో కలిసి మూడు బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తులో బాగంగా ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్,ఎస్.ఐ. పండుదొర వారి సిబ్బంది జ్యోతి బాబు, జాలయ్యలకు రాబడిన పక్కా సమాచారం మేరకు శుక్రవారం నందిగామ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనాసాగారం కొత్త బైపాస్ సర్వీస్ రోడ్డు సమీపంలో అనుమానితుడైన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా ప్రకాశం జిల్లా. చీరాల టౌన్ నవాబ్ పేటకు చెందిన షేక్ అల్తాఫ్ తీసుకున్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు కంచిక చర్ల గ్రామానికి చెందిన మణి కంఠను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేశారు.

ఈ క్రమంలో దర్యాప్తు బృందాలకు రాబడిన సమాచారంతో నందిగామ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనాసాగారం కొత్త బైపాస్ సర్వీస్ రోడ్డు సమీపంలో నిందితుడిని, అతని సమాచారంపై మరొక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని పైన తెలిపిన 13 కేసులలో చోరీ కాబడిన సుమారు 156 గ్రాముల బంగారం, 8.820 గ్రాముల వెండి ఆభరణాలు, దొంగతనానికి ఉపయోగించిన కారు, బైకులను, 40,000/- నగదు మొత్తం సుమారు 20 లక్షల రూపాయల విలువైన చోరి సొత్తును స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవడం, వారి వద్ద నుండి చోరీ కాబడిన సుమారు 20 లక్షల రూపాయల విలువైన చోరి సొత్తును స్వాదీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన నందిగామ టౌన్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ ఎస్.ఐ. పండుదొర వారి సిబ్బంది జ్యోతి బాబు, జాలయ్యలను నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఇత పోలీస్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి





**వత్సవాయి:నవంబర్ 18 మేజర్ న్యూస్ :** ఈనెల 24వ తేదీన జగ్గయ్యపేటలో జరగనున్న సామాజిక సాధికార యాత్రను నియోజకవర్గ ప్రజలంతా జయప్రదం చేయాలని సామినేని ఉదయభాను అన్నారు. మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో అయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో 51 శాతం పదవులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలను ఇంటివద్దకే తెప్పించారన్నారు. ఈ నాలుగున్నరేళ్లులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సేవే ప్రధానంగా భావించి అందరికీ న్యాయం చేశారన్నారు. సమాజంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు వివిధ పదవులిచ్చి సమాజంలో గౌరవ స్థానంలో నిలిపారన్నారు.

మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సానుభూతిపరులు ఈనెల 24వ తేదీన జరగబోయే సామాజిక సాధికార యాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొన వలసిందిగా అయన కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది జగన్



**నందివాడ,మేజర్ న్యూస్:** తెలుగుదేశం జనసేన రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది జగన్" అనే కార్యక్రమంలో గుడివాడ పట్టణం బైపాస్ రోడ్ల లో వలివర్తిపాడు క్రాస్ రోడ్ వద్ద గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరావు, జనసేన నాయకు లు శనివారం ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ మరో 2,3 నెలల్లో ఎన్నికలు రానున్నప్పటికీ గడచిన ఇన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్క రోడ్డు నిర్మించడం కాదు కదా రోడ్డు మీద పడిన గుంతలు కూడా పూడ్చలేక పోయిందని ఆయన విమర్శించారు. గుడివాడ కంకిపాడు రోడ్డు అత్యంత దయనీయమైన స్థితిలో ఉందని ఇప్పటివరకు సుమా రు 15 మంది వరకు ఆ రోడ్డు పై ప్రాణాలు కోల్పోయారని అయినా స్థానిక శాసనసభ్యుడు మాజీ మంత్రి కొడాలి నాని లో ఎటువంటి చలనం లేదని, ప్రజలందరూ 10,12 కిలోమీటర్లు దూరం అయినా పామర్రు మీదగా తిరిగి విజయవాడ వెళ్లాల్సిన దుస్థితి ఈ ప్రభుత్వం కలిగించిందని గతంలో ఇటు వంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని రావి విమర్శించారు. గుంతల పడ్డ రోడ్లును రేపు వేస్తాం మాపు వేస్తాం అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ ఇన్ని సంవత్సరాలు గడచిన తరువాత ప్రభుత్వం ఇప్పుడు ఏదో కొత్తగా టెండర్లు పిలిచి రోడ్లు పూర్తి చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు,రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు వాసే మురళి,జనసేన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు,సాయన్న,రాజేష్,పోలాషి ఉమామహేశ్వరరావు,కాకరాల సురేష్,కొల్లి రమ్య, యార్లగడ్డ సుధారాణి, సర్కార్,షేక్ జానీ,సమ్మెట బ్రహ్మాజీ, రేమల్లె రజనీకాంత్, దొండపాటి మహేష్ నున్న పృథ్వితేజ,యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెలంగాణ మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నందిగామ, నంబర్ 18, మేజర్ న్యూస్:** మండలంలోని కొణతమత్మకూర్ సరిహద్దు చెక్పోస్ట్ వద్ద తెలంగాణ మద్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాల తనిఖీలలో స్కూటీపై తరలిస్తున్న తెలంగాణ మద్యం సిఐ హనీష్ పట్టుకున్నారు.దాములూరు గ్రామానికి చెందిన మువ్వ కిరణ్ వద్ద మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కోట వీరబాబుకు మాజీ ఎమ్మెల్యే సౌమ్య సన్మానం



**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్‌లో శనివారం కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా నియమితులైన కోట వీరబాబు ని పట్టణ తెదేపా కౌన్సిలర్లు తెదేపా నేతల బృందంతో కలిసి శాలువాతో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సత్కరించారు. అనంతరం నందిగామ నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పేరకలపాడు సర్పంచి మన్నే సాత్విక ని అలాగే ఉపాధ్యక్షులుగా మునగచర్ల సర్పంచి పంగులూరు నరసింహయ్య,గోకరాజుపల్లి సర్పంచ్ మల్లెల శ్రీనివాసరావుని ప్రధాన కార్యదర్శిగా మామిడి వెంకటేశ్వరరావుని కార్యదర్శులుగా ఎన్నికైన షేక్ మల్లికాబాను షేక్ ఇబ్రహీంను స్థానిక తెదేపా నేతలతో కలసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు గాడిపర్తి కోటేశ్వరరావు మృతి



**నందిగామ, నవంబర్ 18,: మేజర్ న్యూస్:** హనుమంతుపాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు గాడిపర్తి రామకృష్ణ తండ్రి కోటేశ్వరరావు అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందారు. రేపు ఉదయం వారి స్వగ్రామం హనుమంతుపాలెం స్వగృహం నుండి అంతిమయాత్ర నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివిధ హోదాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు.

## నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల నిండు ప్రాణం బలి




**వత్సవాయి నవంబర్ 18 మేజర్ న్యూస్:** మండలంలో మక్కపేట గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో చనిపోయారు అని స్థానిక ఎస్.ఐ బి అభిమన్యు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన గుడేటి జయప్రకాష్ తండ్రి గురుమూర్తి వయసు 19సం.లు ఎం ఆర్ టి జూనియర్ కాలేజిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు అని అన్నారు. శుక్రవారం సాయంత్రం సుమారుగా 5.00 గం.ల సమయంలో అదే మండలంలో వారి అమ్మమ్మ ఊరు అయిన చిట్టేల గ్రామం వెళ్ళి పనులు ముగించుకొని తిరిగి ప్రయాణం ఏపీ 16 డిబి 1385 నెంబర్ గల ద్విచక్ర వాహనం పై సుమారుగా 11.30 గం.ల సమయంలో స్వగ్రామం వస్తుంటే ఎస్ సి కాలనీ, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ సమీపంలో చిల్లకల్లు వైపు నుండి వత్సవాయి వైపు వెళ్లుతున్న టిఎస్ 28 టిఏ 9959 నెంబర్ గల ఫ్లయస్ ట్యాంకర్ అతి వేగంగా, నిర్లక్ష్యంగా, హారన్ కూడా కొట్టకుండా రాంగ్ రూట్ లో వచ్చి ద్విచక్ర వాహనదారుడు గుడేటి జయప్రకాష్ ని డీ కొట్టగా అతను అక్కడికక్కడే మృతి చెందారు అని అయన తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వం ఆసుపత్రికి స్థానికులు ద్వారా తరలించడం జరిగిందన్నారు. డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని స్థానిక ఎస్.ఐ తెలిపారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో.. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నెహ్రూ నగర్ లో వేంచేసి యున్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని వేదమంత్రోచ్ఛరణతో ఆశీర్వదించిన ఆలయ పండితులు, స్వామివారి తీర్థ ప్రసాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డోర్ నెంబర్ లేని ఓట్లకు విచారణ జరపాలి



**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్** :మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందిగామ మండల తహశీల్దార్‌కి నందిగామ మండలంలోని కొన్ని గ్రామలలో జీరో డోర్ నెంబర్లులలో కొన్ని వోట్లు ఉన్నాయని దీని విచారణ చేసి, డోర్ నెంబర్‌లలో వోట్లు వుండే విధంగా చూడాలని వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మనేని విక్రమ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల బిక్షాలు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు లచపాలెం వెంకట్రామయ్య, బండారు రోశయ్య, కొండూరు నరసింహరావు, మైనార్టీ నాయకులు నాగులు మీరా పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ వ్యాన్‌కు ప్రధాని మోడీ బొమ్మ ఉంచాలి



**నందిగామ, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కేంద్ర గవర్నమెంటు బియ్యానికి రాష్ట్రము యొక్క బొమ్మలు వేసుకుంటున్నారు. కాబట్టి ప్రధాన మంత్రి ఫోటో వ్యాన్ మీద మీ, రేషన్ షాపులో ప్రధాన మంత్రి ఫోటో పెట్టాలని బిజెపి నాయకులు అన్నారు. బియ్యాన్ని కేజీకి 34 రూపాయలు కేంద్రం ఇస్తుందని బియ్యం వ్యాన్ కి60/కేంద్రం ఇచ్చిందని తెలియపరచి రెండవ తారీకు లోపు గవర్నమెంట్ స్పందించి మోడీ స్టిక్కర్లు వేయాలని లేదా దీనిపై ఉధృతం చేసి మేమే స్టిక్కర్లు వేస్తామని ఆర్డిఓ కి వినతి పత్రం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కేదార్నాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వంట పాత్రలు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలంలోని 26 ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని ఎం.ఇ.ఒ కార్యాలయం నుండి పంపిణీ చేశారు. మండలంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా 26 పాఠశాలలకు గానూ 2,45,115 రూపాయల విలువ గల వంట పాత్రలను శనివారం మండల విద్యాశాఖాధికారులు (ఎం.ఇ.ఒ 2) అన్నపరెడ్డి పిచ్చయ్య పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ, సి.ఆర్.పి.లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం పొందటానికి గ్రంధాలయాలు చాలా అవసరం



## గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగూర్ గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఇంటర్ విద్యార్థులకు సామాజిక, సాంస్కృతిక, చరిత్ర విజ్ఞానానికి గ్రంధాలయాలు ఏ విధంగా ఉపయోగపడతాయి అనే అంశం మీద, డిగ్రీ విద్యార్థులకు డిజిటల్ గ్రంధాలయం ఎలా ఉండాలి అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం 12 గంటలకు విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానం పొందటానికి గ్రంధాలయాలు చాలా అవసరం ఉన్నవని, రీసెర్చ్ చేసే వారికి పాత పుస్తకాలు, పత్రికలు భద్రపరిచే గ్రంధాలయాలు కల్పతరువు వంటివి అని తెలిపారు. చరిత్ర, విజ్ఞానం, సామాజికం మొదలగు ఎన్నో పుస్తకాలను గ్రంథాలయంలో భద్రపరచి ఉంటాయని వాటిని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేస్తే మన చరిత్ర, ఆనాటి విజ్ఞానం సొంతం అవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది , కి. ఉమా రాణి, వై.ధనలక్ష్మి, డి. రమేష్, కే.రాంబాబు, జే. శంకర్, కుమార్, ఫణి బాబు పాల్గొన్నారు.



## పుస్తకపఠనంతో ఆలోచన శక్తిలో మార్పులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పుస్తకపఠనంతో ఆలోచనలో ఎన్నో మార్పులు వస్తాయని తహశీల్దార్ ఎల్.వి.ఎన్ శివరామకృష్ణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 5 వరోజు శనివారం గ్రేడ్ 1 గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జె ప్రభుదాసు అధ్యక్షతన పుస్తక పఠనం ఆవశ్యకతపై అవగాహన, విద్యార్థులకు చెస్ పోటీలు, పర్యావరణ పరిరక్షణలు మానవుని పాత్ర అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్ధార్ ఎల్ శివరామకృష్ణ పాల్గోని పలు



అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్గించారు. ఎన్.ఆర్.ఐ వికాస్ ప్రిన్సిపాల్ కె వెంకటేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పి సుబ్బారావు లు పుస్తక పఠన ఆవశ్యకతను వివరించారు. 8,9,10 తరగతి విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించి ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో మానవుని పాత్ర అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు వారోత్సవాలు ముగింపు 20 వ తేది సోమవారం ఉదయం బహుమతి అందచేయడం జరుగుతుందన్నారు.

## 19వ వారం కొనసాగుతున్న అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం వెంకటరమణ ఫిల్లింగ్ స్టేషన్ సమీపంలో కోనసీమ కొబ్బరి అన్నం పాయింట్ వద్ద శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం 19 వ వారం పూర్తి అయ్యింది. ఆర్ చిన్నారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ అన్నదానంలో 200 మందికి పైగా నిరుపేదలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు. గరికిపాటి రామ్, వివేక్ ల మిత్రబృందం ఆద్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు బొప్పనబాను, జనసైనికులు పాల్గోని సేవలందించారు.

## ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన మేయర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలు నిమిత్తం ఏర్పాట్లును నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వివిధ ప్రదేశాలు నుండి యాత్రికులు వస్తారు కావున మరుగుదొడ్లు, మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఆలయ కమిటీ సూచనలు చేయటమే కాకుండా ఏమైనా అవసరం ఉన్న యెడల ప్రతి సమస్యను తమ దృష్టి కి తీసుకుని రావాల్సిందిగా మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో 5వ డివిజన్ ఇంచార్జ్ వేముల వనబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని ఫోటోను పెట్టాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న రేషన్ పంపిణీ వాహనాలపై భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలను పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ భారతీయ జనతా యువమోర్చా కృష్ణాజిల్లా అధ్యక్షులు నాగలింగం అయోధ్య రామచంద్రరావు నేతృత్వంలో మచిలీపట్నం ఎంఆర్‌ఓ ఆఫీసులో అధికారులకు వినపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పాల రామాంజనేయులు, గాయత్రి, మత్తి వెంకటేశ్వరరావు, వెన్న పనిరాజ్ అభినందన అంజనాదేవి, పద్మజ దుర్గ సుబ్బారావు, శీను హరికృష్ణ బొర్రా రాధా, విజయ్ అనిల్, అమ్మాజీ, శ్రీరామ్ శ్రీరామచలమలచెట్టి ప్రసాద, ఈశ్వర్, రాంబాబు, యువ మోర్చా జిల్లా సెక్రెటరీ వీరమల్లు అభినందన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ - జనసేన సర్కారుతోనే పేదల జీవితాల్లో వెలుగులు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం– జనసేన ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కొల్లేరు సత్యనారాయణ, వాడపల్లి మహేష్ పేర్కొన్నారు. ఆ దిశగానే అభివృద్ధి – సంక్షేమం మేళవింపుగా కూటమి ఉమ్మడి మేనిఫెస్టో సిద్ధమవుతోందన్నారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఈ మేరకు స్థానికులందరికీ హామీ ఇచ్చారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# దివిసీమ ఉప్పెన

# మహా విషాదం


మృతుల జ్ఞాపకార్థం ఫైలాన్

**అది తలచుకొంటే ఇప్పటికీ దివిసీమ ప్రజల గుండె జలదరిస్తుంది.**

**ఆ ఉప్పెనలో 14 వేల మంది పైగా మృత్యువాత పడగా**

**దివిసీమలోనే 9 వేల మంది మరణించారు.**

**రూ. 172 కోట్ల ఆస్తి సముద్రంపాలైంది.**

**1977 నవంబర్ నెలలో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడి**

**క్రమేపి బలపడి నవంబర్ 19 న పెను ఉప్పెనగా బీభత్సం సృష్టించింది.**


గ్రామాలు విడిచి వెళ్తున్న గ్రామస్థులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమను ఉప్పెన రూపంలో కబళించి నేటికి 46 సంవత్సరాలు కవస్తున్నా దివిసీమలో కనీస అవసరాలైన తాగునీరు, రహదారులను పూర్తి స్ధాయిలో గత ప్రభుత్వాలు అభివృద్ధి చేయలేకపోయాయి. అవనిగడ్డ నుండి కోడూరు మీదగా హంసలదీవి, పాలకాయతిప్ప రహదారి అవనిగడ్డ నుండి నాగాయలంక మీదగా పరిసర లంక గ్రామాలకు వెళ్ళడానికి రహదారులు అధ్వానంగా ఉన్నాయి. నాగాయలంక, కోడూరు మండలాలలో జనవరి నుండి జూన్ నెల వరకు తాగునీటికి నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీర ప్రాంతాల్లో తుఫాను షెల్టర్లను అభివృద్ధి చేసిన దాఖలాలు కూడా కనిపించడం లేదు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా ఎక్కడ వేసిన గోంగళి అక్కడే అన్న చందనంగా దివిసీమ అభివృద్ధి మిగిలిపోయింది. నాగాయలంక మండలం ఎదురుమొండి వద్ద వాయుగుండం తీరాన్ని దాటగా గంటకు 130 నుండి 160 కి॥ మీ ॥ వేగంతో వీచిన గాలులలకు సముద్ర అలలు 8 మీ ॥ ఎత్తున ఎగిసిన రాకాశి అలల సముద్రతీర ప్రాంతాన్ని ముంచి మొత్తం తుడిచి పెట్టుకుపోయింది. దివిసీమతో పాటు గుంటూరు జిల్లా నిజాంపట్నం, రేపల్లేలో ప్రళయం సృష్టించి 14 వేల మందికి పైగా పొట్టన పెట్టుకోగా ఒక్క దివిసీమలోనే 9 వేల మంది మృత్యువాత పడ్డారు. కోడూరు మండలం పాలకాయ తిప్పలో 460, మూలపాలెంలో 300, నాగాయలంక మండలం సోర్లగొందిలో 714 మంది భవనాలలో తలదాచుకున్నవారు. నాగాయలంక మండలంలోని సోర్లగొంది, నాచుగుంట, సంగమేశ్వరం, ఎదురుమొండి, ఈలచెట్లదిబ్బ, ఏటిమోగ, కమ్మనమోల, దీనదయాళపురం, గుల్లలమోద, నాలి, భావదేవరపల్లి గ్రామాలను కోడూరు మండలంలోరి పాలకాయతిప్ప, హంసలదీవి, ఉల్లిపాలెం, బసవనపాలెం, గొల్లపాలెం, ఊటగుండం, ఇరాలి గ్రామాలు ఉప్పెన తాకిడికి తుడిచి పెట్టుకుపోయాయి. సముద్ర తీర ప్రాంతం నుండి సుమారు 20కి॥మీ॥ సముద్రం నీరు చొచ్చుకు వచ్చిన నీటితో గ్రామాలలో బీభత్సం సృష్టించింది. ఈ ఉప్పెన తాకిడికి గుట్టలు, చెట్లు పట్టుకుని కొంత మంది ప్రాణాలు కాపాడుకొగా, కోడూరు మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో తలదాచుకున్నవారు మాత్రమే బ్రతికారు.

### ఆ కాలరాత్రిని దివిసీమ మరువలేదు

43 సంవత్సరాల క్రితం సరిగ్గా ఇదే తేదిన పెను తుఫాను విలయతాండవం చేసింది. ఈ తేదీ గుర్తుకు వస్తే నేటికి దివిసీమ గుండెల్లో వణుకు పుట్టుకు వస్తుంది. ఈ తుఫానులో 9 వేల మందికి పైగా జల సమాధి కాగా లక్షల సంఖ్యలో పసువులు, గొర్రెలు, మేకలు చనిపోగా వేలల్లో కోళ్ళు మృత్యువాత పడగా, 170 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాల్లినట్లుగా అప్పటి ప్రభుత్వ లెక్కలు తెలియచేస్తున్నాయి. అప్పటి శాసనసభ్యులు దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో ఉప్పెన అనంతరం సీనీనాటక రంగ కళాకారులు, విదేశీలు, స్వచ్ఛంద సంస్ధలు పలువురు సేవా తత్పరులు అందించిన సేవలు మరువలేనివి. మండల పరిధిలోని పులిగడ్డలో నిర్మించిన ఫైలాన్ ఉప్పెన మృతుల కాలరాత్రికి సాక్షం దివిసీమ. ఉప్పెన ఆ కాలరాత్రిలో ఉప్పెన మీదపడి గ్రామాలకు గ్రామాలనే శవాల దిబ్బగా మార్చివేసింది. రాత్రికి రాత్రే నిద్దరలోనే శవాలుగా మారిపోయారు. తల్లి పొత్తిళ్ళలో సేదతీరుతున్న చిన్నారులను రాకాశి అలలు నిద్రలోనే మింగేశాయి. ఎక్కడా చూసినా ఇలాంటి హృదయ విదారక దృశ్యాలేనెన్నో దివిసీమలోనే ప్రళయ భీభత్సం సృష్టించింది. ఆ పెను ఉప్పెన మిగిల్సిన విషాదం అంతా ఇంతకాదు. నవంబరు 19 తో దివిసీమ ఉప్పెనకు 46 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వ్యాసం. ఉప్పెన మృతుల సంస్మరనార్ధం గాంధీక్షేత్రంలో ఇదే రోజు సభ నిర్వహించి మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ పులిగడ్డ వద్ద నిర్మితమైన స్థూపం వద్ద పలు పార్టీల నేతలు కొవ్వోత్తులను వెలిగించి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉండటం ఆనాదిగా జరుగుతూనే ఉంది.


శవాలను ఒక చోటకి చేరుస్తున్న గ్రామస్థులు


ఎక్కడ చూసిన శవాల గుట్టలే..




చిన్నారుల మృతదేహాలు

## గిరిజనులకు హక్కులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గిరిజనులకు హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గిరిజన సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో స్ధానిక చింతగుంటపాలెం వద్దగల గిరిజన కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయాన్ని గిరిజనులంతా అందిపుచ్చుకోవాలని కోరారు. గిరిజనులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా సామాజిక ఆర్థికపరమైన న్యాయాన్ని పొందగలుగుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి ధూర్జటి మాట్లాడుతూ గిరిజనులంతా విద్యాపరంగా ఆర్థికపరంగా పురోగతి సాధించాలని, మధ్యలో చదువు మానేసిన గిరిజనులకు సంక్షేమ శాఖ విద్య కొనసాగింపు కు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ మసలయ్య ఉచిత న్యాయ సహాయాన్ని అందించే విధానాలను తెలియజేశారు. ఈ సమావేశంలో స్ధానిక ఏఎస్ఐ కోటేశ్వరరావు, పి శివకుమార్, సచివాలయ సెక్రటరీలు న్యాయ సేవాధికార సంస్థ, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## అంత్యక్రియలకు మేమున్నాం సేవా సంస్థ ఆర్థిక సాయం

**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణం ఒకటవ వార్డు శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం సమీపంలో నివసిస్తున్న దావు సుధాకర్(53) వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు ఇటీవల కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. సుధాకర్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి దీంతో అతని కుటుంబ సభ్యులు అంత్యక్రియలు చేయడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మేమున్నాం ఫౌండేషన్ ద్వారా సుధాకర్ మృతదేహం అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించామని పౌండేషన్ అధ్యక్షులు వీణం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సుధాకర్ కుమారునికి హార్దిక సహాయం కింద 3000/- రూపాయల నగదు తమ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో అందించామన్నారు. అంతేగాక తమ సంస్థ ద్వారా అతని కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మేడక కిషోర్,నల్ల సాయిబాబు, స్థానికులు చిల్లిముంత శ్రీనివాస రావు,ఆనంద్ వారి బంధువులు ఉన్నారు.

## ఉద్యమ కార్యచరణం ప్రకటించుకోవాల్సిన అవసరం ఉంది



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ జాతీయ అధ్యక్షులు వైవి రాజేంద్రప్రసాద్, సర్పంచ్ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఆదేశాల మేరకు రాష్ట్రమంతట ప్రతి నియోజకవర్గానికి సర్పంచుల సంఘాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా కృష్ణాజిల్లాలో ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోలి వసంత కుమార్ సర్పంచుల సంఘం అధికార ప్రతినిధి గల్లా తిమోతి, కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం ఇన్చార్జి, రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్పనేని రవి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సంఘం అధ్యక్షులు పంచకర్ల సురేష్, కాగిత గోపాల్ రావు ఆధ్వర్యంలో అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన మూడు నియోజకవర్గాలకు గాను సర్పంచ్లందరూ కలిసి హాలో అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శి ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం పెదపాలెం సర్పంచి దున్న రాజేష్ ని, ప్రధాన కార్యదర్శిగా మోదుమూడి పంచాయతీ బచ్చు బేబీ ని మచిలీపట్నం నియోజకవర్గం అధ్యక్షులుగా బుద్రపోతు పాలెం పంచాయితీ సర్పంచ్ ఘట్టే సుశీల మణి, ప్రధాన కార్యదర్శిగా పోలాడుతిప్ప పంచాయతీ సర్పంచ్ మోకారాజుని, పెడన నియోజకవర్గం సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా చిన్న తుమ్మిడి పంచాయతీ ఓరుగంటి యజ్ఞేశ్వర వెంకటాచలం, ప్రధాన కార్యదర్శిగా కోమల్లపూడి సర్పంచ్ పత్తిపాటి అనూషని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచులకు జరుగుతున్న అన్యాయాలను ప్రస్తావిస్తూ రాబోయే రోజుల్లో మనందరం సంఘటితంగా పోరాడే విధంగా ఉద్యమ కార్యచరణం ప్రకటించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. మమేకమై ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొనే విధంగా ఆలోచన చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గం సర్పంచ్ సంఘ అధ్యక్షులను సన్మానిస్తూ త్వరలోనే వై వి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేస్తామని తెలియజేశారు.

## రక్త దానం చేద్దాం... ప్రాణాలు కాపాడుదాం... : మైత్రీ ఫౌండేషన్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటన లో తెలియచేశారు. ఆదివారం ఉదయం 09.30 గంటలకు స్థానిక రామానాయుడు పేట లో ఉన్న అరుణ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్త దానం చేయడానికి మైత్రీ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. గత 2 సంవత్సరాల కాలంలో తమ సంస్థ ద్వారా సుమారు 500 కు పైగా యూనిట్స్ రక్తాన్ని అత్యవసర సమయాల్లో దాతల సహకారంతో అందించామన్నారు. మనం ఒక్కసారి ఇచ్చే రక్తం మరో ముగ్గురి ప్రాణం కాపాడతుందని, ప్రతి ఇంటిలో ఒక రక్తదాతను సమాజ సేవకునిగా తయారు చేయటమే మా లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమంలో రక్త దానం కోసం చాలామంది తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని ప్రతి ఒక్క రక్త దాత కు మైత్రీ ఫౌండేషన్ తరపున తగిన ప్రోత్సాహకం లభిస్తుందని తెలిపారు. ఎవరైనా రక్త దానం చేయదలిస్తే మైత్రీ ఫౌండేషన్ నెంబర్ 7799077798 కి ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవచ్చని తెలియజేసారు.

# పథకాల లబ్దిని నిరుపేదలకు అందించడమే కులగణన ముఖ్య ఉద్దేశ్యం





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని అన్ని నిరుపేద కులాల వారికి అందించడమే కులగణన ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అన్నారు. జిల్లాలో కులగణన నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర, స్వమిత్వ తదితర అంశాలపై శనివారం జాయింట్ కలెక్టర్ డా. సంపత్ కుమార్ ఆయన కార్యాలయం నుండి యంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నిరుపేద వర్గాలకు సామాజిక న్యాయం అందించాలన్నదే కులగణన ప్రధాన లక్ష్యమన్నారు. ఈనెల 27వ తేదీ నుండి వారం రోజుల పాటు కులగణన సర్వే చేపట్టేందుకు అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 22, 23 తేదిలలో మండల స్థాయిలోను, 24,25 తేదీలలో సచివాలయ స్థాయిలోను శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న కుల గణన సర్వే లో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ సర్వే తోడ్పడుతుందన్నారు. కుల గణన సర్వే గ్రామ/వార్డ్ సచివాలయాలు పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, కుటుంబ సభ్యుల విద్య, ఆర్థిక, సామాజిక, కులం, ఉపకులం కులగణన వివరాల ప్రత్యేక యాప్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. సర్వే లో సచివాలయ కార్యదర్శి, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. కుటుంబ సభ్యులు తెలియజేసిన కులాన్ని పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుందని, కుల నిర్ధారణ కోసం ఎటువంటి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించవలసిన అవసరం లేదన్నారు. కుటుంబంలోని సభ్యులు వివిరాలు యాప్‌లో నమోదు చేసిన తరువాత 18 సంవత్సరాలు వయస్సు నిండిన సభ్యులు ఈ-కెవైసి తో నిర్ధారించవలసి ఉంటుందన్నారు. సర్వే వివరాలను ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమానికి అనుసంధానించడం గానీ, తొలగించడం గానీ జరగదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ విజయవంతానికి అన్ని ముందుస్తు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. డిసెంబర్ 15 నుంచి జనవరి 25 వరకు నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలలో జిల్లాకు చెందిన యువ క్రీడా కారులు పాల్గొని వారి క్రీడా ప్రతిభను ప్రదర్శించేలా కృషి చేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో కాంపిటీటివ్ కేటగిరీలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో అయిదు అంశాల్లోనూ నాన్ కాంపిటీటివ్ కేటగిరీలో యోగా, టెన్నీక్వాయిట్, మారథాన్, స్థానిక ప్రధాన్యమున్న సంప్రదాయ క్రీడల్లో పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. 15 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనేలా ఈ నెల 20తేదీ నుండి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా మహిళా క్రీడాకారులు భాగస్వాములయ్యేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామ కఠంలో నివసిస్తున్న ప్రజలందరికి వారు నివాసించే భూమిపై శాశ్వత హక్కును కల్పించేందుకు జగన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో స్వమిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## నేడే ఆస్ట్రేలియా ఇండియా ఫైనల్ పోర్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లీగ్ దశ నుండి నాకౌట్ వరకు అన్నీ గెలిచి అందరూ బీకరమైన ఫామ్ లో ఉన్నారు. అదృష్టం మన వైపే ఉందని ఏమరపాటుతో ఉంటే ఆస్ట్రేలియాతో కుదరదు. అది అల్లాటప్ప జట్టు కాదు. అసలు సిసలైన ఫైనల్ లిస్ట్ క్వాలిటీ ఉన్న జట్టు. ఏమాత్రం అవకాశం వచ్చినా కప్పు ఎగరేసుకుపోయే మెరిట్ ఉన్న జట్టు. న్యూజిల్యాండ్‌కు ఇచ్చినట్లుగా 400 రన్స్ భారీ స్కోర్ టార్కెట్ ఇచ్చినా సరే ఆస్ట్రేలియా ఏ మాత్రం కంగారు పడకుండా అవకాశం దొరికితే దానిని కూడా అధిగమించగలదు. ఒక క్యాచ్ మిస్ మొత్తం ఫలితాన్నే డిసైడ్ చేయవచ్చు. వన్ డే ఆట అంటేనే అది ఏదైనా జరగవచ్చు. అన్నీంటికి మించి మితిమీరిన ఆత్మవిశ్వాసం కూడా కొన్ని సార్లు పొరపాట్లు చేయిస్తుంది. గతంలో మనల్ని ఓడించిన ఆస్ట్రేలియా మీద 20 ఏళ్ళ నాటి ప్రతీకారం అనే ఫాన్స్ ఎమోష్నల్ భావన, ఈ సారి కప్ తప్పదు అనే నమ్మకం సాక్షాత్తు ప్రధాని ఫైనల్ ఆట చూడటానికి స్టేడియానికి రావడం ఫైనల్ మీద బాగా హైప్ క్రియేట్ కావడం, ప్రముఖులు ఎందరో మంది ఆటను వీక్షించడానికి వస్తుండటం వంటి ఇండియన్ జట్టు మీద ఒత్తిడిని పెంచుతాయి. క్షమి తప్ప మిగతా బౌలర్లు ఎక్కువ రన్స్ ఇస్తున్నారు. అది సరిచేసుకోవాల్సిన అంశం. లైన్ అండ్ లెంత్ బాల్స్ ప్రత్యర్థిని కట్టడి చేస్తాయి. ఫీల్డింగ్ వరకు ఇండియా జట్టు బాగానే ఉంది ఎవరూ కేర్‌లెస్‌గా ఉండటం లేదు. బ్యాటర్లు మంచి ఫామ్‌లోనే ఉన్నారు. ఎటువచ్చి ఇలాంటి కీలకమైన మ్యాచ్‌లో ఎవరు తక్కువ తప్పులు చేస్తే వాళ్ళే విజేతలు. అదే ఇండియా మనస్సులో ఉంచుకోవాల్సిన బలమైన పాయింట్.

# అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది





**నందివాడ,మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డులోని వెంచేసిన అయ్యప్పస్వామి ఆలయ కమిటీ, అర్చకుల ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి ఆలయాన్ని శనివారం గుడివాడ తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సందర్శించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ, అర్చకు లు రాముకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలా ధారులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యతమైన అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయకమిటీకి, అర్చకులకు, అయ్యప్ప భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన నిర్వాహణ కమిటీ ప్రసిడెంట్ కొత్త వీరయ్య, తాళ్ళూరి వెంకట సుబ్బారావు, తుంపుడి సాంబశివరావు, కొల్లిపర సాయి, కె. ఫణి, ఆర్యవైశ్య సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు ఎక్కలి మణిదీప్, సెక్రటరి చెక్కా రాంసుధీర్, సిహెచ్ మల్లిక్, కొత్తా కిరణ్, దేసు సురేష్ కుమార్, సుగ్రీవ విజయభాస్కర్, బెజవాడ బాజీశ్వర రావు. జే.రాంబాబు, తిరివీదిలి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో పారిశుధ్య నిర్వహణ తీరు పరిశీలన

## విధులలో అలసత్వం వహించకుండా భాద్యతగా నిర్వర్తించాలి : కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం, క్షేత్రస్థాయి పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని పశ్చిమ నియోజకవర్గం, సర్కిల్-1 పరిధిలో గల 40 వ డివిజన్ భవానిపురం, 43వ డివిజన్ ఊర్మిళ సుబ్బారావు రోడ్, సీతరెడ్డి కాలనీ పర్యటించి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. 40 వ డివిజన్ భవానిపురం నేషనల్ హైవే పక్కనే ఉన్న రోడ్ మార్జిన్స్ లో ఉన్న పిచ్చి మొక్కలను త్వరగా తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 43వ డివిజన్ ఉర్మిళ సుబ్బారావు నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని, మెయిన్ రోడ్ పనులు తొందరగా పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సర్కిల్ 1 నారాయణ మూర్తికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి అదే డివిజన్లో సీత రెడ్డి కాలనీ లో పర్యటించి క్షేత్ర స్థాయి లో పరిశీలించి అక్కడున్న ప్రజలలో కొంత మందికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్స్ లేకపోవడం గమనించి సీతారెడ్డి కాలనీ లో ఉన్న ప్రజలు అందరూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్ తప్పనిసరిగా తీసుకోనేతట్టు చర్యలు తీసుకోమని సర్కిల్ 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ మూర్తికి ఆదేశాలు ఇచ్చారు. బిన్ ఫ్రీ సిటీలో భాగముగా నగరములోగల అన్ని డంపర్ బిన్నులను తొలగించడం జరిగినందున ప్రజలందరు తప్పనిసరిగా తమ ఇంటినుండే చెత్తను తడి, పొడి చెత్త గా వేరుచేసి ప్రతిరోజు మీ ఇంటివద్దకు వచ్చు పారిశుధ్య సిబ్బంది కి అందించ వలసినదిగా తెలియచేసినారు. అలాగే పారిశుధ్య కార్మికులు అందరు ప్రతిరోజు చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ కచితంగా చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నగరంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని పెంపొందించలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు.







# కృష్ణవేణి సంగీత నీరాజనాన్ని ఘనంగా నిర్వహిద్దాం..

## కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 18, మేజర్ న్యూస్ :**కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేది నుండి 12 వరకు విజయవాడలో నిర్వహించనున్న కృష్ణవేణి సంగీత నీరాజనాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారం అందించాలనని కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి కోరారు. డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి శనివారం నగరంలోని హోటల్ వివంతలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ భార్గవ్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యావతి మాట్లాడుతూ సాంస్కృతి, సాంప్రదాయాలలో తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, వారసత్వాన్ని వెలుగులోకి తీసుకురావడానికి పురాతన కళలైన హరికథ, నామసంకీర్తనలపై ప్రజల దృష్టిని పునరుద్ధరించేందుకు కృష్ణవేణి సంగీత నీరాజనాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశలో జీవం పోసుకున్న కర్నాటక సంగీతాన్ని సంగీత నీరాజనం ద్వారా తెలుగు వారికి చాటి చెప్పేందుకు సంగీత ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నామన్నారు. విజయవాడలో డిసెంబర్ 10వ తేది నుండి మూడు రోజుల పాటు నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో నిష్ణాతులైన సంగీత విద్వాంసులు కళాకారులచే కర్నాటక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కర్నాటక సంగీతానికి చెందిన దాదాపు 30 మంది గురువులు వారి శిష్య బృందం సంగీత ప్రదర్శన ద్వారా కనువిందు చేసేలా ఏర్పాటు చేయనున్నామన్నారు. తెలుగు జాతి సంస్కృతి సాంప్రదాయలను ప్రజలు చాటి చెప్పే విధంగా సంగీత వాయిద్య ప్రదర్శనలతో పాటు తెలుగు వారి వంటకాలతో ఫుడ్ కోర్టులను రాష్ట్రంలో పేరెన్నికగన్న కలంకారి, ఉప్పాడ, వెంటకగిరి, గద్వాల్, పోచనపల్లి, మంగళగిరి వంటి వస్త్రాప్రదర్శన ఏర్పాటు చేయనున్నామన్నారు. కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహణకు తుమ్మలపల్లి కళక్షేత్రం, బెరంపార్క్, దుర్గాఘాట్లు వేదికలు కానున్నాయన్నారు. విజయవాడ నగరంతో పాటు రాష్ట్రంలోని విజయనగరం, బొబ్బిలి, విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, ఒంగోలు, కర్నూలు నగరాలలో కృష్ణవేణి సంగీత నీరాజనం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పండుగ వాతావరణంలో నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసేలా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ఎఫ్‌యంరేడియో, ఆల్ఇండియా రేడియో, రైల్వేస్టేషన్లు ప్రసార మాద్యమాల ద్వారా ముందుగా విస్తృత ప్రచారం చేయడంతో పాటు కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి రజిత్ భార్గవ్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనాన్ని విజయవాడతో పాటు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. 700 సీట్ల సామర్థ్యం గల తుమ్మలపల్లి కళాక్షేత్రం సంగీత నీరాజనం కార్యక్రమానికి అనువుగా ఉంటుందన్నారు. కృష్ణా నది తీరాన ఉన్న బెరంపార్కు, దుర్గాఘాట్‌లో నిర్వహించే కార్యక్రమాలు కనువిందు చేస్తాయన్నారు. సంగీత నీరాజనానికి సంబంధించి రాష్థ ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తి సహయ సహకారాలు అందించడం జరుగుతుందని రజిత్ బార్గవ్ తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి. విద్యావతి ఇంద్రకీలాద్రి చేరుకుని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం సంగీత నీరాజనం నిర్వహించే తుమ్మలపల్లి కళాక్షేత్రం బెరంపార్కు, దుర్గఘాట్ పరిశీలించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ భవన నిర్మాణాలను పూర్తిచేసి

# అందుబాటులోకి తీసుకురండి

### అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



విజయవాడ, మేజర్ న్యూస్ : నాడు-నేడు కింద జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణాల ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆయన క్యాంపు కార్యాలయం నుంచి శిశు సంక్షేమ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు- నేడు కింద జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సుమారు రూ. 17 కోట్ల అంచనాలతో మంజూరుచేసిన 83 కొత్త భవనాలు, 26 మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. చేపట్టిన పనులలో ఒక భవన నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని, మరో 20 భవన నిర్మాణాలు దాదాపు పూర్తికావచ్చాన్నారు. 15 రోజుల్లోగా నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. డిసెంబర్ చివరినాటికి పూర్తిస్థాయిలో పనుల పూర్తికి కృషిచేయాలన్నారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్ కొరత లేకుండా సమగ్రశిక్ష అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఈవో సీవీ రేణుక, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరావు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ప్రతినిధి సరస్వతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ప్రతినిధి ప్రసాద్, ఎస్ఎస్ఏ ఈఈ సోమేశ్వరరావు, ఏపీఈడబ్ల్యూపీఐసీ ఈఈ అనిల్ కుమార్, చిల్లకల్లు, నందిగామ, మైలవరం, తిరువూరు, విజయవాడ రూరల్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు హాజరయ్యారు.

# బ్యాంకింగ్ చరిత్రలో మచిలీపట్నానికి ప్రత్యేక స్థానం ఉంది




## యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకట్రావు

**మచిలీపట్న, మేజర్‌న్యూస్ :** వంద సంవత్సరాల క్రితం భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి మహనీయులు మచిలీపట్నంలో ప్రారంభించిన ఆంధ్ర బ్యాంక్ భారతదేశం అంతా విస్తరించి మచిలీపట్నం చరిత్రను సుస్థిరం చేసిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కే.వెంకట్రావు అన్నారు. ఆంధ్రాబ్యాంక్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం 22వ డివిజన్ దేవుని తోట యానాదుల కాలనీలో వంద మందికి శీతాకాలం పరిష్కరించుకుని దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ కే. వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు నుండి పదవి విరమణ చేసిన, సంస్థ శత జయంతి ఉత్సవాలు చేస్తున్నందుకు రిటైర్ ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులను అభినందించారు. తన పదవీకాలంలో రీజనల్ మేనేజర్ గా ఆంధ్ర బ్యాంకు మచిలీపట్నంలో సేవ చేసే అదృష్టం తనకి కలిగిందని వెంకట్రావు అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ చలి లో బాధపడుతున్న పేద వారిని గుర్తించి భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరు మీద పేదవాళ్లకు దుప్పట్లు అందజేయడం ఎంతైనా ఆదర్శప్రాయం అని అన్నారు. మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి యూనియన్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు మంజూరు చేయటం పట్టాభి సీతారామయ్య పట్ల గౌరవాన్ని తెలియజేస్తుందని అన్నారు. రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కొల్లు సాయి మోహన్ రావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు లో పనిచేయటం తమ జీవితంలో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తమ పదవి విరమణ చేసిన భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవాస్ఫూర్తి లో భాగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో సంతోషమని అన్నారు. సంస్థను గుర్తు పెట్టుకొని సేవ చేయటం ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్. రాజారాం, గిరీష్ బాబు, రీజినల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యదర్శి వై. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు తోటమూల విద్యార్థులు

**పెడన,మేజర్ న్యూస్ :** నున్న పట్టణములో జిల్లా స్థాయిలో జరిగిన రగ్బీ అండర్ 17పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల 9వ తరగతి విద్యార్థి బొడ్డు పండు ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి క్రిష్ణా జుట్టుకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి. నరసింహారావు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ది 16 న విజయవాడ స్టెల్లా కాలేజీలో జరిగిన అండర్ 19 బాలుర రగ్బీ పోటిల యందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూల 9వ తరగతి విద్యార్థులు వల్లభు చరణ్, దాసరి సాగర్ ఉమ్మడి క్రిష్ణా జిల్లా జుట్టుకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయి రగ్బీ ఆటల పోటీలు ది20-12-2023 న అండర్ 17, 22 అండర్ 19 విభాగంలో కర్నూలులో జరగనున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు బి.పండు,వి.చరణ్ డి.సాగర్ లను, ఇంతటి ప్రతిభ కనబరిచడానికి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి.నరసింహారావు ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



# రానున్న ఎన్నికల్లో అవనిగడ్డ ఎమ్మెల్యేకు డిపాజిట్లు కూడా దక్కవ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు డిపాజిట్లు కూడా దక్కవని జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. ప్రతి శని ఆది వారాల్లో టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడి ఆందోళన కార్యక్రమంలో భాగంగా గుంటల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే కార్యక్రమాన్ని మండల పరిధిలోని రామ చంద్రాపురం, చిరువోల్లంక రహదారిపై నిరసన తెలియచేసి మాట్లాడారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో నిరసన తెలియచేసి మాట్లాడారు. అవనిగడ్డ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఏ రోడ్డు చూసినా గుంటలు తప్ప రోడ్డు కనిపించడం లేదన్నారు.రోడ్డు దుస్థితిపై నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది తప్ప రోడ్డు మరమత్తులు చేసి ప్రజల ఇబ్బందులు పరిష్కరిద్దాం అనే ఆలోచన లేకుండా తయారు అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లు ఉంటే అందులో 15-18 వలే కోట్లు రోడ్ల కోసం కేటాయిలించాల్సి ఉందని, ఆ నిధులు కూడా ఉపయోగించుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రజలు అసమర్థ ఎం.ఎల్.ఎ ని గెలిపించుకున్నారని, ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుద్వాని గద్దె దింపాలన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమాన్ని నిర్వహించడం కంటే నియోజకవర్గంలో గుంతల అవనిగడ్డకు దారేది కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. బయటకు వెళ్ళిన వారు క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారా అన్న గ్యారెంటీ లేకుండా పోయిందని నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు ప్రమాధాలను గుర్తుచేశారు. తాజాగా ఎం.ఎల్.ఎ పాఠశాల బస్సు కూడా పిల్లలను తీసుకుని స్కూల్‌కు వస్తూ ప్రమాదానికి గురైన విషయం అందరికి తెలిసిన విషయమే అన్నారు. ఇన్ని ప్రమాదాలు జరిగి ఎంతో మంది కాళ్ళు, చేతులు పోగొట్టుకుంటున్నా ఎం.ఎల్.ఎ మనస్సు మాత్రం కరగడం లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరిద్దాం అన్న ఆలోచన కూడా లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల కోట్లు రూపాయల అప్పు ఉంటే సంక్షేమానికి కేవలం 2.4 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే వినియోగించారని, మిగిలిన డబ్బులు ఏమైయ్యాయని ప్రశ్నించారు. అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ పనికి మాలిన అసమర్ధ నాయకులను గెలిపించుకున్నామని రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ కలయికలో వైసిపి నామరూపాలు లేకుండా పోవడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి.సెల్ నాయకులు ఎం ఆదినారాయణ, అవనిగడ్డ, కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండె శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసే పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుంతల నిర్మాణం పూర్తి చేయాలని నిరసన

**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నారా లోకేష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆర్ అండ్ బి రహదారులలో గల గుంతల నిర్మాణం పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు మిత్రబృందం నిరసన వ్యక్తం చేశారు. చందాపురం గ్రామంలో ముప్పాళ్ళ వెళ్లే ఆర్‌అండ్ బి రోడ్డుపై గల గుంతల లేకుండా చేయాలని గుంట్ల రోడ్లలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ప్రయాణాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు,రోడ్లపై ఉన్న గుంతల నిర్మాణాలను తక్షణమే పూర్తిచేయాలని, ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, చందాపురం బ్రిడ్జి నిర్మాణం, నందిగామ నియోజకవర్గంలో, రాష్ట్రంలో రహదారులపై ఉన్న గుంటల నిర్మాణం పూర్తి చేసి, ప్రజల ప్రయాణాలను సౌకర్యవంతం చేయాలని హనుమంతరావు డిమాండ్ చేశారు.

### క్యాంపస్ ప్లేసిమెంట్స్‌లో...

## అమ్రిత సాయి 17 మంది విద్యార్థుల ఎంపిక



**కంచికచర్ల నవంబర్ 18 మేజర్ న్యూస్ :** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన బ్రాడ్ టాక్సెస్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలియ చేసారు. కంపెనీ హెచ్‌ఆర్ కళాశాల బీటెక్ ఎంసీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో 17 మందిని కంపెనీ తరుపు మేనేజ్మెంట్ ట్రైనీ లు గా ఎంపిక చేశారు వారికి 2 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ 2023-24 బ్యాచ్ విద్యార్థులలో 191 మంది ఇప్పటికే ఉద్యోగాలు సాధించటంతో పాటు 12 లక్షల ప్యాకేజీ తో సత్తా చాటారని తెలియ చేసారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ & కరెస్పాండంట్ రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి. రామారావు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## నెలకుదిటి తిరుపతయ్యకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**నందిగామ, నవంబర్ 18, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేట 10వ వార్డులో ప్రము ఖ వ్యాపారవేత్త ఆయిల్ బంకు తిరుపతయ్య గనూతన గృహప్ర వేశ వేడుకలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జయరాం, కుటుంబ సభ్యులు నెలకుదిటి కాశీ విశ్వేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999